# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 27, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- V నంబరు -- 3

శక సంవత్సరం – 1934, చైత్రం – 7

**TUESDAY, THE 27th MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— V No. - 3**

**7 - Chaitra, 1934 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(9వ సమావేశం : ఇరవైఏడవ రోజు)**

**మంగళవారం, మార్చి 27, 2012**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను చర్చకు అనుమతించుట గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం-2)

4. 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

5. కోత తీర్మానాలు (అనుబంధం -3)

6. సభా కార్యక్రమం

7. ముఖ్యమంత్రి ప్రకటన

ఎస్.సి., ఎస్.పి., టిఎస్‌పి నిధుల కేటాయింపు మరియు ఖర్చు చేయడంపై

క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు గురించి

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## మంగళవారం, మార్చి 27వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను చర్చకు అనుమతించుట గురించి

MR.SPEAKER: - I am in receipt of Adjournment Motions.

Adjournment Motion given notice of by Erraballi Dayakar Rao garu and others "Regarding the circumstances prevailing in Telangana Region in view of delay in taking decision on Formation of Separate State for Telangana is disallowed".

Adjournment Motion given notice of by Sri Eatala Rajender Garu and other "Regarding the need to adopt a Resolution for Formation of Separate State of Telangana keeping in view the suicides and sacrifices of Hundreds of youth is disallowed".

Adjournment Motion given notice of by Sri G.Mallesh garu and others and Sri E.Lakshmi Narayana garu "Regarding the need to adopt a Resolution for formation of Separate State for Telangana is disallowed".

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu "Regarding the need to spend the Sub-plan funds for the Welfare of S.Cs/S.Ts is also disallowed".

All the Adjournment Motions have been disallowed. Let us move into the Question Hour. Question No. 5166.

( తెలుగు దేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ప్లకార్డులు ప్రదర్శిస్తూ తెలంగాణాపై చర్చ చేపట్టాలని నినాదాలు చేసారు )

( అంతరాయం )

Please go back to your seats. Let us go on with question hour. Please go back to your seats.

( టి.ఆర్.ఎస్ పార్టీకి  చెందిన కొందరు సభ్యులు పోడియం వద్దకు వెళ్లి '' తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో వెంటనే తీర్మానం చేయాలి,  భోజ్యా నాయక్ మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలి'' అని ఉన్న ప్లకార్డులు పట్టుకొని తెలంగాణాపై చర్చ చేపట్టాలనీ, జై తెలంగాణా అంటూ నినాదాలు చేయసాగారు )

( అంతరాయం )

No slogans please.  Leave it at that.

( సభ్యులు శ్రీ నాగం జనార్ధన రెడ్డి '' వెల్ '' వద్దకు వెళ్లి తెలంగాణాపై చర్చ చేపట్లాలని, ముఖ్య మంత్రి గారిని రమ్మన మనండి,  జై తెలంగాణా అంటూ  నినాదాలు చేయసాగారు )

( అంతరాయం )

No slogans please.

శ్రీ ఎం. నర్సింహులు:  (పోడియం వద్ద నుంచి) వాస్తవానలను బయటకు రానివ్వండి, చర్చ చేపట్టండి.  ఎందుకు భయపడుతున్నారు.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ప్రొసీడింగ్స్  జరగాలనే మనం ప్రయత్నిస్తున్నాం.  పరస్పరంగా స్లోగన్స్  వద్దు, No slogans.  Leave it at that.  Please go back to your seats.

( పోడియం వద్ద ఉన్న సభ్యుల నుండి తెలంగాణాపై చర్చ చేయాలంటూ నినాదాలు )

దయచేసి సహకరించండి.  గౌరవ సభ్యులందరిని కోరేదేమిటంటే,  Please go back to your seats. దయచేసి సహకరించండి.

(అంతరాయం )

Now, the House is adjourned for Fifteen Minutes.

(The House then adjourned at 9.05 a.m. for Fifteen Minutes).

ఉ.**10.20**

(The House reassembled at 10-26 a.m. with Mr. Speaker in the Chair.)

(అంతరాయం)

(కొంత మంది 'తెలంగాణా రాష్ట్ర సమితి' సభ్యులు పోడియం వద్ద నిలబడి ' మంత్రి పదవులు కావాలా మాతృ భూమి కావాలా? ' భోజ్యానాయక్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి' ' రాజవౌళి ఆశయాన్ని కొనసాగిద్దాం, తెలంగాణా సాధిద్దాం' అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి, 'జై తెలంగాణా, జై జై తెలంగాణా', పలు మార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

(కొంత మంది 'తెలుగు దేశం పార్టీ' సభ్యులు పోడియం వద్ద నిలబడి ' తెలంగాణా అమరవీరుల త్యాగాన్ని వృధా పోనీయం' అన్న ప్లకార్డులను ప్రదర్శించారు. 'జై తెలంగాణా, జై జై తెలంగాణా', పలుమార్లు నినాదాలు చేశారు. )

(అంతరాయం)

( సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి పోడియం వద్ద నిలబడి'జై తెలంగాణా, జై జై తెలంగాణా' అంటూ నినాదాలు చేశారు.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)

MR.SPEAKER: All the Questions are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం-2)

ఉ.**10.30**

## 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక
## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

MINISTER FOR LEGISLATIVE AFFAIRS ( Sri D. Sridhar Babu on behalf of the Minister for Labour and Employment)Sir, I beg to move -

"That the Government be granted a sum not exceeding Rs. 500, 53,83,000/- under Demand no. XX (20)- Labour and Employment."

MINISTER FOR LEGISLATIVE AFFAIRS ( Sri D. Sridhar Babu on behalf of the Minister for Endowments) Sir, I beg to move –

"That the Government be granted a sum not lexceeding Rs. 51, 74, 66,000/- under Demand no. XXVI (26)—Administration of Religious Endowments."

MINISTER FOR FORESTS, ENVIRONMENT, SCIENCE AND TECHN OLOGY (Sri Shatrucherla Vijaya Rama Rao) Sir, I beg to move—

" That the Govedrnment be granted a sum not exceeding Rs. 523, 90, 73,000/- under Demand no. XXIX (29) – Forest, Science, Technology and Environment."

MINISTER FOR MAJOR INDUSTRIES ( Dr.J.Geetha Reddy): Sir, I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 1025, 88, 05, 000/- under Demand no. XXXVI (36)—Industries and Commerce."

MINISTER FOR TOURISM, CULTURE AND YOUTH SEVICES AND SPORTS (Sri Vatti Vasant Kumar): Sir, I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 107, 71, 96,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

MINISTER FOR FINANCE (Sri Anam Rama Narayana Reddy) on behalf of the Minister for Information, Technology and Communications): Sir, I beg to move --

"That the Government be granted a sum not exceeding Rs. 150, 53, 70,000/- under Demand NO. XXXIX (39) – Information Technology and Communications."

MINISTER FOR MAJOR INDUSTRIES (Dr. J. Geetha Reddy on behalf of the Chief Minister). Sir, I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 1,93, 37, 000/- under Demand No. XL (40) – Public Enterprises."

MR. SPEAKER: Demands moved.

## కోత తీర్మానాలు (అనుబంధం –3)

MR. SPEAKER : Cut Motions from 687 to 725 are deemed to have been moved.

MR. SPEAKER: The House is adjourned for half-an-hour.

(At 10-32 am. The House was adjourned for half-an-hour.)

మ.12.50

(విరామానంతరం సభ మ. 12.52 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్, టి.డి.పిలకు చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు)

("తెలంగాణా పై తీర్మా నాన్ని ప్రవేశ పెట్టాలి " అంటూ టి.ఆర్.ఎస్ సభ్యులు నినాదాలు చేశారు)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : దయచేసి కూర్చోండి. Please sit down. హ రీష్ రావు గారూ, మీ సభ్యులను దయచేసి కూర్చోమనండి.

(అంతరాయం)

ముఖ్యమంత్రి గారు, ఎస్.సి ఎస్.పి, టి.ఎస్.పి పైన స్టేట్‌మెంట్ చేస్తారు కాబట్టి దయచేసి కూర్చోవలసిందిగా టి.ఆర్.ఎస్ సభ్యులను కోరుతున్నాను.

(తిరిగి అంతరాయం)

Please sit down. Please take your seats. ఎస్.సి ఎస్.పి, టి.ఎస్.పి పైన గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేయబోతున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

రాజేందర్ గారూ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎస్.సి ఎస్.పి, టి.ఎస్.పి పైన గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేయబోతున్నారు. దయచేసి మీ సభ్యును కూర్చోమనండి.

(INTERRUPTIONS CONTINUED)

Please take your seat. SC, SP, TSP is very important. ఈ రాష్ట్రంలో ఉన్న కోట్లాది మంది దళిత , గిరిజనులకు సంబంధించిన ఎస్.సి ఎస్.పి, టిఎస్‌పి పైన రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు స్టేట్‌మెంట్ చేయబోతున్నారు. దయచేసి కూర్చోవాలని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నర్సింహులు గారూ, మీ సభ్యులను కోర్చోమనండి.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్, టి.డి.పిలకు చెందిన శాసన సభ్యులు పోడియం వద్ద నుండి తమ తమ స్థానాలకు వెళ్లిపోయారు)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, చాలా రోజుల నుండి ఎస్.సి ఎస్.పి, టి.ఎస్.పికి సంబంధించి న నిధులు దేశంలో, ఇతర రాష్ట్రాలలో కాని సక్రమంగా ఖర్చు కావడం లేదు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : స్టేట్‌మెంట్ కాపీలను సర్క్యులేట్ చేయాలి.

## ముఖ్యమంత్రి ప్రకటన
## ఎస్.సి., ఎస్.పి., టి.ఎస్.పి నిధుల కేటాయింపు మరియు ఖర్చు చేయడంపై క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు గురించి

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి):It is an oral Statement. ఎవరికైతే ఫండ్స్ అలాట్ అవుతున్నాయో, ఆ వర్గాల వారికి ఆ ఫండ్స్ చేరడం లేదు. కేవలం లెక్కల్లో చూపిస్తున్నారు తప్ప అవి వారికి సక్రమంగా ఖర్చుపెట్టే విధానంలో, మనం అవలంభించే పద్ధతి, ఖర్చు పెట్టే దాంట్లో, ప్లానింగ్‌లో సక్రమమైన మార్గం అవసరమని ఆలోచించుకొని, నిన్న మా పార్టీకి సంబంధించిన ఎస్.సి, ఎస్.టి ఎం.ఎల్.ఏలు, మినిస్టర్స్ అందరం కూర్చొని దీనిని ఏ విధంగా చేయాలి, ఒక పద్ధతి ప్రకారం మనం

ప్లాన్ చేసుకొని ముందుకెళ్లాలని అనుకున్నాము. వారికి సంబంధించి ఈ ఫండ్స్ అన్ని డిపార్ట్‌మెంట్స్‌కి అలకేట్ చేయడం జరుగుతోంది. 16.23%, 6.6% నిష్పత్తి ప్రకారం, ఫండ్స్ అలకేట్ చేసినప్పటికీ ట్రాన్స్‌ఫర్ కావడం లేదు, చాలా డిపార్ట్‌మెంట్స్‌లో ఖర్చు కావడం లేదు అని చాలా రోజుల నుండి ఆందోళన ఉంది. అది వాస్తవం. ఇది మొదలైనప్పటి నుండి, అంటే 1979-80 నుండీ ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ పూర్తిగా ఖర్చుపెట్టలేని పరిస్థితి ఉంది. లాస్ట్ క్వార్టర్‌లో బయటకు వస్తున్నాయి కాని ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతోంది.

ఈ విషయంలో ఏ విధంగా చేయాలని ఆలోచించి నేను కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నాను. ముఖ్యంగా వీరు, త్వరలో అంటే ఒకటిన్నర, రెండు మాసాలలోపు ... ఎస్.సి, ఎస్.పి, టి.ఎస్.పికి సంబంధించిన ఫండ్స్‌లో ప్రతి రూపాయి, ఆ వర్గాల వారికి చేరేందుకు ఏ విధంగా చేయాలని ఆలోచించి చేయడం జరుగుతుంది. దీనికి సంబంధించి ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో కాని, బడ్జెట్ అలకేషన్‌లో కాని ఇప్పుడున్న సమస్యలు, పరిస్థితులు ఏమిటో చూసి, లీగల్ డిపార్ట్‌మెంట్స్‌తో వీరు మాట్లాడి, అన్నీ స్టడీ చేసి ఒక పద్ధతి ప్రకారం, వారికి ఉపయోగకరంగా ఖర్చు పెట్టాలని, ఇప్పుడున్న స్థితిని మార్చే విధంగా, వారి కోసం ఏ ఏ కార్యక్రమాలు చేయాలని ఆలోచించి ఈ సబ్ కమిటీ ప్లాన్ చేసి, చర్యలు తీసుకోవాలని చెప్పడం జరుగుతుంది. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి ప్రతి ఏరియాకి, ప్రతి జిల్లాకి ప్రత్యేకమైన అవసరాలు ఉండొచ్చు, ఆ అవసరాలను ఈ డబ్బు నుండి తీర్చడానికి వీలు ఉంటుంది. ఎస్.టిలకు ఎడ్యుకేషన్‌కి, హెల్త్‌కి ఎక్కువ అవసరం ఉంటుంది. ఎస్.సిలకు హెల్త్ మరియు అక్కడి పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోడానికి, హాస్పిటల్స్‌కి, స్కూల్స్‌కి, రెసిడెన్షియల్ హాస్టల్స్‌కి, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం అవసరం ఉంటుంది. ఐ.టి.ఐలు స్పెషల్‌గా ఎస్.సి, ఎస్.టిలకు పాలిటెక్నిక్స్ ఇట్లా షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ క్రియేట్ చేసి, ఈ షెల్ఫ్ ఆఫ్ వర్క్స్‌కి సంబంధించి మనం ఏ విధంగా చేయాలి అనే విషయంలో మార్గదర్శకాన్ని మనం చూపించాలని కోరడం జరుగుతుంది. వీటిల్లో మనం ఏ కార్యక్రమాలు తీసుకుంటే, కచ్చితంగా వారు దారిద్ర్య రేఖకు పైకి రాగలుగుతారు, ఏ సమస్యల పైన ప్రభుత్వం ఫోకస్ చేయాలని ఒక ప్లాన్ ప్రకారం చేయడం జరుగుతుంది. సబ్ కమిటీ కూడా అందరి సలహాలు తీసుకొని ఒక నివేదికను సబ్మిట్ చేయమని కోరడం జరుగుతుంది.

మ.1.00

వారు పేపర్ సిద్ధం చేసిన తరవాత అవసరమనుకొంటే ఒకటి, రెండు రోజులు శాసనసభ సమావేశమై దానిని ఏ విధంగా చట్టంగా చేయాలి, మనం కేటాయిస్తున్న నిధులలో ప్రతి రూపాయి కూడా

ఏ విధంగా సద్వినియోగం చేయాలి, ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికలో కేటాయించిన నిధులు వారికి చేరాలనే విధంగా అన్ని అంశాలు కూడా మనం ఆర్థిక, న్యాయ, ప్రణాళిక శాఖలతోబాటు స్టేక్‌హోల్డర్స్ అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని మనం ఏ విధంగా చేయాలో లీగల్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పరచి ప్రభుత్వం ఉపప్రణాళిక కింద కేటాయించిన ప్రతి రూపాయి కూడా ప్రతి సంవత్సరం ఖర్చు అయ్యే విధంగా చేయడానికి ఏ విధంగా చేయాలనే సజెషన్‌ను కమిటీ నుంచి కోరడం జరుగుతుంది.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు )

ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలలో కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించడం లేదు కాబట్టి ఇకనుంచైనా సక్రమంగా వినియోగించాలని ప్రధాన మంత్రి గారికి యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు లేఖ రాయడం జరిగింది. ఏప్రిల్ 1వ తేది నుంచి 12వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమవుతుంది కాబట్టి ప్రణాళికా సంఘం సలహా కూడా ఇస్తుందని ఆశిస్తున్నాం. సబ్‌కమిటీ నియామకం గురించి కూడా ప్లానింగ్ కమీషన్‌కు కూడా లేఖ రాయడం జరిగింది. ప్లానింగ్ కమీషన్ సలహా కూడా తీసుకొని సబ్ కమిటీ తీర్మానం ద్వారా ముందుకు వెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కూడా ఎస్సీ, ఎస్టీలకు సంబధించిన వారినందరినీ దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చేందుకు చేయాల్సిన అన్ని కార్యక్రమాలను చిత్తశుద్ధితో చేస్తుంది. మా ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం కాబట్టి ఒక పద్ధతి ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

(అధికార పక్ష సభ్యుల నుంచి తిరిగి చప్పట్లు )

ఎక్కడైనా చిన్న చిన్న లొసుగులు కూడా లేకుండా నిధులను సద్వినియోగం చేసేందుకు, ప్రతి రూపాయి కూడా సక్రమంగా ఖర్చు చేసేందుకు సలహా ఇచ్చేందుకు సబ్ కమిటీని త్వరలోనే నియమించి, ఆ కమిటీ చేసిన సిఫార్సులపై చర్చించేందుకు ఒకటి, రెండు రోజులు శాసనసభను ప్రత్యేకంగా సమావేశపరచి, అవసరమనుకుంటే రీఅప్రాప్రియేషన్‌ను ఈ బడ్జెట్‌లోనే చేసి ఖర్చు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల వినియోగం గురించి కొంత మంది ఆందోళన చెందుతూ ట్యాంక్‌బండ్ దగ్గర ధర్నాలు, నిరాహార దీక్షలు చేస్తున్నారు. నిధుల సక్రమ వినియోగం విషయంలో వారిని కూడా సలహాలు ఇవ్వమని కోరుతున్నాను. అదే విధంగా వారు చేస్తున్న ధర్నాను విరమించమని కూడా కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు చప్పట్లు చరిచారు)

డా.నాగం జనార్దన రెడ్డి (నాగర్ కర్నూల్)ః (మైక్ లేకుండా) ఇంత మంచి తెలంగాణ కోసం చచ్చిపోతుంటే ఎలా సార్? మీరు ఆ విషయం ఎందుకు మాట్లాడరు?

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు ప్లకార్డులు ధరించి పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

(డా.నాగం జనార్దన రెడ్డి, మరి కొందరు తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు ముఖ్యమంత్రి సీటు వద్దకు వెళ్లి వారితో వాగ్వాదానికి దిగారు)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మాణిక్య వరప్రసాద్ గారూ, మాట్లాడండి.

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావు (గ్రామీణాభివృద్ధి మరియు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు కూర్చోవాలి. ఈ రోజు శాసనసభలో ముఖ్యమంత్రి గారు చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు కాబట్టి ఈ విషయంపై అందరూ చర్చించాలి.

(అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన నిర్ణయం ఎస్సీ, ఎస్టీల పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అద్భుతమైన ఆలోచన.

(తిరిగి తీవ్ర అంతరాయం)

MR.DEPUTY SPEAKER: The House adjourned to meet again at 9.00 A.M., tomorrow.

(The House then adjourned at 1-04 p.m., to meet again at 9-00 A.M. ie.,Wednesday, 28th March, 2012).

* * *